RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 శనివారం06 జులై2024 పేజీలు : 6 Digital Edition

నిరుద్యోగులకు మేలు జరిగే

## నిర్ణయాలే తీసుకుంటాం



**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:**

నిరుద్యోగుల ఆందోళనల దృష్ట్యా శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి తన నివాసంలో సమావేశం ఏర్పాటు చేశారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, సామ రామ్మోహన్రెడ్డి, పవన్ మల్లాది, ప్రొఫెసర్ రియాజ్, టీచర్ల జేఏసీ హర్షవర్ధన్రెడ్డి, ఓయూ విద్యార్థి నాయకులు చనగాని దయాకర్, మానవతారాయ్, బాల లక్ష్మి, చారకొండ వెంకటేష్, కాల్వ సుజాత తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో నిరుద్యోగులకు సంబంధించిన డిమాండ్లు, జరుగుతున్న ఆందోళనలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడారు.

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సవాల్

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:



బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా కార్యాలయం వరంగల్ రాజకీయ దుమారం రేపుతోంది.లి గురువారం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. తమ పార్టీ ఆఫీసు సక్రమమేనని, తమ పార్టీ ఆఫీసు ఇటుక కదిల్చినా.. గాంధీభవన్ కూలుతుందంటూ హెచ్చరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించిందని, వారు చేసిన అక్రమాలను నెగ్గించుకునేందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ భవనాన్ని టచ్ చేస్తే గాంధీ భవన్ కూలుస్తామంటున్నారని, మొగోళ్లయితే గాంధీభవన్ ను టచ్ చేయాలని సవాల్ విసిరారు. ల్యాండ్ కబ్జాలు చేసినోళ్లపై రౌడీ షీట్ ఓపెన్ చేసి చెడ్డీలు మీద ఉరికిస్తమని హెచ్చరించారు. దాస్యం వినయ్ భాస్కర్ చేసిన అక్రమాలు రెండు రోజులకు ఒకటి చొప్పున బయటపెడుతానని పేర్కొన్నారు. హన్మకొండ జిల్లాను నాశనం చేశారని ఫైర్ అయ్యారు. ఇక నర్సంపేటలో పీకలేని పెద్ది సుదర్శన్ రెడ్డి ఇక్కడి వచ్చి పీకుతాడా అంటూ ఘాటుగా విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పినా వాళ్లకు ఇంకా బుద్ధి రాలేదన్నారు. తాను వాళ్లలా గాలి మాటలు మాట్లాడడం లేదని, అన్ని అధారాలు ఉన్నాయని, వాళ్లకు ఆ స్థలాన్ని కేటాయించలేదని, ప్రెస్ క్లబ్ వెనకాల ఉన్న జాగా ఇస్తే వారు మార్పు కోసం లెటర్ పెట్టారు కానీ.. కేటాయించలేదన్నారు. ఇక కరెంటు మీటరు లేదని, ఇంటి నెంబర్ కూడా లేదని ఇవి నిజాలు కావో లేదో వాళ్లే చెప్పాలన్నారు. వాళ్లదగ్గర ప్రూఫ్ లు ఉంటే తీసుకురావాలని హన్మకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సవాల్ విసిరారు

## ఎర్రచందనం స్మగ్లింగ్ పెద్ద తలకాయలు పట్టేయాలి

పవన్ కల్యాణ్ ఆదేశం

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:



ఎర్రచందనం స్మగ్లింగ్పై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలోనే శుక్రవారం అటవీ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, ఎపిలో జరగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణా వెనక పెద్ద తలకాయలు ఉన్నాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్మగ్లరతో పాటు వాళ్లను వెనకుండి నడిపిస్తున్న వారిని కూడా పట్టుకోవాలని అధికారులకు సూచించారు. శేషాచలం అడవుల్లో కొట్టేసిన ఎర్రచందనం దుంగలను స్లగ్మర్లు ఎక్కడ దాచి పెడుతున్నారో తక్షణమే గుర్తించాలని పవన్ అధికారులను ఆదేశించారు.

## తాపీ పట్టిన రాహుల్ గాంధీ

మన సాక్షి గొంతుక/ ఢిల్లీ:

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కాసేపు తాపీమేస్త్రి అవతారం ఎత్తారు. భవన నిర్మాణ కార్మికులతో కలసి పార, తాపీ పట్టుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో సిమెంట్ లో నీళ్లుపోసి కలపడంతోపాటు తాపీతో మెట్ల నిర్మాణం చేపట్టారు. ఇందుకు సంబంధించిన వీడియో, ఫొటోలను కాంగ్రెస్ పార్టీ తమ అధికా రిక 'ఎక్స్' ఖాతాలో పంచుకుంది. కార్మికులు తమ చేతులతో దేశాన్ని నిర్మిస్తున్నారని తెలిపింది.

ఢిల్లీలోని గురు తేజ్ బహ దూర్ నగర్ లో కొందరు భవన నిర్మాణ కార్మికులను రాహుల్ గురువారం సాయంత్రం కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాసేపు వారితో కలిసి భవన నిర్మాణ పనుల్లో పాలుపంచు కున్నారు...



## కేసీఆర్ కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

**మన సాక్షిగొంతుక/**



మాజీ సీఎం కేసీఆర్కు, బీఆర్ఎస్ పార్టీకిమంత్రి సీతక్క లీగల్ నోటీసులు ఇచ్చారు. బీఆర్ ఎస్ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని సీతక్క నోటిసులు జారీ చేశారు. 'ఇందిరమ్మ రాజ్యం.. ఇసుకాసురుల రాజ్యం' ప్రతిష్టకు భంగం కలిగేలా ఉందని సీతక్క ఆరోపించారు. వంద కోట్లకు పరునష్టం దావా వేసిన మంత్రి సీతక్క. బేషరతుగా లిఖిత పూర్వక క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. జూన్ 24వ తేదీన బీఆర్ఎస్ అధికారిక సోషల్ మీడియా పేజీలో పోస్టులు పెట్టారు. నిరాధార ఆరోపణలు చేశారని, ఇది పద్ధతి కాదని ఆమె పేర్కొన్నారు.

## ఏడుగురు ఎమ్మెల్యే ల డుమ్మా



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

తెలంగాణ భవన్లో నిర్వహించిన బీఆర్ఎస్ కీలక సమావేశాని నగరానికి చెందిన ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. మరో 15 మంది కార్పొరేటర్లూ గైర్హాజరయ్యారు. కండువాల మార్పిడి సీజన్ నడుస్తోన్న సమయంలో ఒకరోజు ముందు సమాచారమిచ్చినా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సమావేశానికి దూరంగా ఉండటం చర్చనీయాంశమైంది. హైదరాబాద్లోనే ఉండి కూడా కొందరు ఎమ్మెల్యేలు రాలేదు. శనివారం జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం జరుగనున్న నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై శు క్రవారం తెలంగాణ భవన్లో సమావేశం నిర్వహించారు. గురువారం మధ్యాహ్నామే తలసాని శ్రీనివాస్ యాదవ్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లకు సమావేశానికి రావాలని సమాచారం అందించారు.



## ఆర్టీసి బస్సులో ప్రసవం

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్ఆర్టీసి బస్సులో ప్రసవం చేసిన సిబ్బందికి , మహిళా ప్రయాణికులకుమంత్రి పొన్నం ప్రభాకర్, అభినందించారు. హైదరాబాద్ బహదూర్ పురలో టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ప్రసవం చేసిన ముషీరాబాద్ డిపో కండక్టర్ సరోజ, మహిళా ప్రయాణికులకు నా అభినందనలు. సమయస్పూర్తితో వ్యవహరించడం వల్లే తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారు.వారికి సరైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. సామాజిక సేవలో ఆర్టీసీ సిబ్బంది ఉండటం అభినందనీయం అన్నారు

## నేడు తెలుగు సీఎంలు భేటీ

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్::

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని ప్రజాభవన్ వేదికగా శనివారం సాయంత్రం 6 గంటలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు భేటీ కానున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.



## తెలంగాణలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం

మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహా



అచ్చంపేట :- పులులు, శైవ క్షేత్రాలు, జలపాతాలకు నిలయమైన నల్లమల అటవీ ప్రాంతాన్ని దేశ, విదేశాల పర్యాటకులను రప్పించే దిశగా నల్లమల్లలో ఎకో టూరిజం హబ్ గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో టూరిజాన్ని అభివృద్ధి చేసి రాష్ట్ర ఆర్థిక వనరులను పెంపొందించనున్నట్లు మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్లలో పర్యాటకరంగం అభివృద్ధికై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని రంగాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర దేవస్థానాన్ని, నిరంజన్ షావలి దర్గాను సందర్శించి దర్శించుకున్నారు.

అనంతరం అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామ శివారు చింతల చెరువు వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు 75 వన మహోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలసి 350 మొక్కలు నాటారు. అనంతరం నల్లమల్ల అటవీ ప్రాంతంలోని బౌరాపూర్ పెంట వరకు జంగల్ సఫారీ వాహనంలో మంత్రులు ఎమ్మెల్యేల అధ్యయన బృందం పర్యటించి, నల్లమల అటవీ ప్రాంతంలో పలు పర్యాటక ప్రదేశాలను పరిశీలించారు.ఫరహాబాద్ వ్యూ పాయింట్ ను బృందం సభ్యులు సందర్శించారు.అక్కడే పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ

నల్లమల్ల అటవీ ప్రాంతంలో అందమైన, అత్యంత రమణీయమైన పర్యాటక వనరులు ఉన్నాయని, దేశ విదేశాల పర్యాటకులను నల్లమల్ల ప్రాంతంలో సందర్శించే విధంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి నల్లమల్ల ప్రాంతం ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిసే విధంగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చెందేలా ప్రతి జిల్లాలో ప్రతి నెలలో సందర్శించి పర్యాటక రంగం కేంద్ర బిందువుగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ కర్తవ్యమని మంత్రి చెప్పారు. టూరిజం అభివృద్ధితో పాటు తెలంగాణ నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.టెంపుల్, పరహాబాద్ లో వ్యూ పాయింట్ ప్రకృతి ప్రేమికులకు చాలా ఆనందాన్నిస్తుందని, ఇలాంటి ప్రకృతి రమ%ౌ%శనివారం సాయంత్రం 6 గంటలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు భేటీ కానున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# బాధితులకు అండగా ఉప్పల్ ఎమ్మెల్యే



ఇంటికి వెళ్లి కాపీని అందజేసిన బండారి లక్ష్మారెడ్డి

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా

కష్టం వచ్చింది అంటే చాలు నేనున్నా అంటూ భరోసా ఇచ్చే నాయకుడు బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ డివిజన్ సరస్వతి కాలనీ కి చెందిన మల్లేష్ కుమారుడు తనుష్ చెవి కి సంబంధించిన సమస్యతో బాధపడుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 5 లక్షల %బూాజ% నీ మంజూరు చేయిచి వారి ఇంటికి శుక్రవారం వెళ్లి అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అందరూ సహకరించాలి అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో %దీ=ూ% పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ ,సీనియర్ నాయకులు ఆకుల మహేందర్, మేకల మధుసూదన్ రెడ్డి, మేకల మేఘమాల, జెట్టా కిషోర్, సుక్క కిరణ్ నిరంజన్ చారి, శ్రీనివాస్, పంగ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శనివారం సాయంత్రం 6 గంటలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు భేటీ కానున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# న్యూ పవర్ కుంపు శిక్షణతోనే మానసిక, శరీర శక్తి సాధ్యం.

న్యూ పవర్ కుంపు శిక్షణ పై యువత ఆసక్తి పెంపొందించుకోవాలి.

1000 పైగా అవార్డులను సొంతం చేసుకున్న ఘనత అహ్మద్ ఖాన్ బ్రూస్లీ మాస్టర్ ది.



మన సాక్షి గొంతుక / షాద్ నగర్ ప్రతినిధి:-

మానసికంగా శారీరకంగా దృఢంగా మారాలంటే న్యూ పవర్ కుంపు అకాడమి శిక్షణతోనే సాధ్యమవుతుందని షాద్ నగర్ కుంపు మస్టర్ నిర్వాహకుడు అహ్మద్ (బ్రూస్ లీ) అన్నారు. గత 25 సంవత్సరాల క్రితం బాలరాజ్ మాస్టర్ శిక్షణ అందించడంతోనే నేడు అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మాస్టర్ గా జిల్లా అంతర్జాతీయ టోర్నమెంటులలో ఉత్తమ ప్రతిభ చాటుతూ 1000కి పైగా అవార్డులను సొంతం చేసుకున్న ఘనత అతనిది. అతి తక్కువ ఫీజులతో నైపుణ్యమైన శిక్షణ అందిస్తూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. నేటి ఆధునిక సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలపై తమను తాము రక్షించుకునేందుకు న్యూ పవర్ కుంపు శిక్షణ దోహద పడుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఆయా రంగాలలో శిక్షణ అందించేందుకు ప్రోత్సహించాలని మాస్టర్ విజ్ఞప్తి చేశారు. కుంపు శిక్షణతో అనేక ప్రయోజనాలు దాగి ఉన్నాయని,శారీరక శక్తి, మానసిక స్థితి, మరియు ఆత్మనిర్భరతను పెంపొందించేందుకు సహాయపడుతుంది. 1,శారీరక ఫిట్‌నెస్... కుంపు సాధన ద్వారా శక్తి, స్థైర్యం, సహనము, మరియు సౌష్టవం పెరుగుతాయి. 2, ఆత్మరక్షణ కుంపు సరిగ్గా నేర్చుకుంటే, ఆపదల నుంచి రక్షించుకోవడం సాధ్యమవుతుంది. 3,క్రమశిక్షణ మరియు సాధన ద్వారా ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. 4,మానసిక స్థితి ధ్యానం, క్రమశిక్షణ ద్వారా మానసిక ప్రశాంతత మరియు స్థిరత్వం పొందవచ్చు. 5,కుంపు సాధనతో క్రమశిక్షణ మరియు సమయపాలన అభివృద్ధి చెందుతాయిని ఈ సందర్భంగా న్యూ పవర్ కుంపు అకాడమీ నిర్వాహకుడు అహ్మద్ ఖాన్ మాస్టర్ (బ్రూస్ లీ) పేర్కొన్నారు. అతి తక్కువ ఫీజులతో మహిళలకు యువతకు శిక్షణ అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, మహిళలు సిగ్గు బిడియం వంటివి పక్కన పెట్టాలని పిలుపునిచ్చారు.





# సింగరేణి బొగ్గు గనుల వేలంపాటను తక్షణమే రద్దు చేయాలి

సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాడుతాం సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య

రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వామపక్షాల నాయకులు

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో



కేంద్రలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సింగరేణి సంస్థకు సంబంధించిన బొగ్గు గనుల వేలంపాటను వేస్తూ ప్రైవేటు వాళ్లకు అమ్మడానికి కుట్రలు చేయడాని తీవ్రంగా వ్యతిరేకిస్తూ శుక్రవారం వామపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు

ఈ ధర్నాను ఉద్దేశించే సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ బ్రిటిష్ కాలంలో ఏర్పడిన అతిపెద్ద రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ అని రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడిన సింగరేణి సంస్థను కార్పొరేట్ సంస్థలకు అమ్మే కుట్ర చేయడం దుర్మార్గం అని ఆయన విమర్శించారు

సింగరేణి బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థ కేటాయించే వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు

ఈ నిరసన ధర్నాకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు ముత్యాల యాదిరెడ్డి కావలి నరసింహ పై మీద ఓరుగంటి యాదయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి టి రామకృష్ణ సామిడి శేఖర్ రెడ్డి బుద్ధుల జంగయ్య పబ్బతి లక్ష్మణ్ ఎం శ్రీను సిపిఎం నాయకులు నర్సింలు అల్లంపల్లి బాలరాజు కిషన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ రామకృష్ణారెడ్డి సిపిఐ సిపిఎం నాయకులు కార్యకర్తలు ఏఐటియుసి సిఐటియు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు తదితరులు





# గ్రామ కంట భూములను పరిరక్షించాలని ఫరూఖ్ నగర్ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత.

కబ్జాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సోలిపూర్ గ్రామస్తుల డిమాండ్

మన సాక్షి గొంతుక/ షాద్ నగర్ ప్రతినిధి:-



గ్రామ కంట భూములను పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కబ్జాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సోలిపూర్ గ్రామస్తులు ఎమ్మార్వోకు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ 5 వ వార్డులోని సర్వేనేం-01లోవిస్తీర్ణం 05-20 గుంటలు మరియు సర్వేనెం,102 లో 01- 23 గుంటల గ్రామకంతం భూములకు ఫరఖ్ నగర్ మండల ఎమ్మార్వో తక్షణమే స్పందించి సర్వే చేసి వాటికి పర్మనెంట్ హద్దురాలు ఏర్పాటు చేయాలని కోరారు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం సోలిపూర్ గ్రామం, ప్రస్తుతము షాద్ నగర్ మున్సిపాలిటీ 5 వ వార్డులోని సర్వేనెం,01 లో విస్తీర్ణం 05-24 గంటలు మరియు సర్వేనెంబర్,102 లో విస్తీర్ణం 01-23 గుంటలు మాదిగోని కుంట కలదు సర్వేనెం,01లో విస్తీర్ణం 05-25 గుంటల భూమిని అల్వాల్ రెడ్డి అనే వ్యక్తి దగ్గర 1992లో అప్పటి ఎమ్మెల్యే శంకర్ రావు సమక్షంలో ప్రభుత్వం కొనుగోలు చేసి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లను నిర్మించి ప్లాట్లను పంపిణీ చేయగా మిగతా ప్రభుత్వ భూమి కొందరు ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేసి అంతేకాకుండా సర్వే నెంబరు 102 లో విస్తీర్ణం 01-23 గుంటల భూమిలో నుండి మాదిగోని కుంట బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా కొంత భూమి పోయింది . అయితే సర్వేనెంబర్ 102 లో భూమికి అనుకొని ఉన్న పట్టాదారులు అట్టి ప్రభుత్వ భూమిని కబ్జా చేసినారని ఇట్టి విషయంపై గతంలో రెండు సార్లు సర్వే నెంబర్ 102 ను ప్రభుత్వ సర్వేరర్ ద్వారా సర్వే చేయించి హద్దు రాళ్లను పాతగా అట్టి హద్దురాలను పక్కన ఉన్న పట్టాదారులు తీసేసి అంతేకాకుండా సోలిపూర్ గ్రామంలో ప్రభుత్వ గ్రామకంతం భూములను కూడా ఆక్రమించారు రాజకీయ నాయకుల అండదండలు చూసుకొని పట్టాదారులు వారి ఇష్టం వచ్చినట్టు ప్రభుత్వ గ్రామకంతం భూమిని కబ్జ చేస్తున్నారు. ప్రభుత్వ భూములను సర్వే చేయించి పర్మనెంట్ హద్దురాల ఏర్పాటు చేయాలన్నారు. కబ్జాలకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి పునరుతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని లిఖితపూర్వకంగా ఎమ్మార్వో గారికి వినతి పత్రంలో పొందుపరిచిన అంశాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో సింగపాగ జంగయ్య, సింగపాగ నరసింహ, చీపిరి. వెంకటేష్,సింగపాగ. శ్రీశైలం, కావలి. శ్రీకాంత్, శివకుమార్, సోమ్లా నాయక్, రాము నాయక్, బాబు నాయక్, శ్రీహరి, మహేష్,అనిల్ కుమార్, పి.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి శ్రేణులు ముందస్తుగా అరెస్ట్

మన సాక్షి గొంతుక న్యూస్

గండీడ్ జులై 5




మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం బిజెపి శ్రేణులు కలెక్టర్ ముట్టడికి వెళ్తున్న నేపథ్యంలో ముందస్తు అరెస్టు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గండీడ్ బిజెపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి. బీ.జే.వై.ఎం అధ్యక్షుడు టైగర్ రవీందర్ మాట్లాడుతూ బీ.జే.వై.ఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంలో వైఫల్యం చెందడంతో ఈరోజు మహబూబ్నగర్ జిల్లా కార్యాలయం ముట్టడించి నిరుద్యోగులకు బి.జే. వై.ఎం అండగా నిలుస్తుందని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలు కానీ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి గద్దెనెక్కిన తర్వాత ఆరు గ్యారెంటీలు కాదు ఆరుగురు ఎమ్మెల్యేలను చేర్చుకున్నారు హామీలు మరిచి చేరిక మీద దృష్టి పెట్టిన రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగులను మహిళలను రైతులను పేద ప్రజలను మోసం చేసిందని విమర్శించారు గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లు లో అదనంగా పోస్టుల ను పెంచాలని 25000టీచర్ పోస్టులను తో మెగా డీఎస్సీ నిర్వహించాలని ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్ పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలని అన్ని నియామకాల్లో మహిళ అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటాయించాలని పోలీస్ కానిస్టేబుల్ నియామకంలో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీ ఓ నంబర్ 46 ను వెంటనే రద్దు చేయాలని అదేవిధంగా జాబ్ క్యాలెండర్ను వెంటనే విడుదల చేయాలని లేని పక్షాన బీజేవైఎం ఉద్యమం ఆగదని తీవ్రంగా హెచ్చరించారు. జరిగింది నిరుద్యోగుల పోరాటం వల్ల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పోలీసులను అడ్డుపెట్టుకొని ఆడుతున్న మీ అరాచకాలను ఇంకా మేము సాగనివ్వం. గతంలో ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు గ్రూప్ టు 2 గ్రూప్ 3 డీఎస్సీ పోస్టులు 25000 ఖాళీగా ఉన్నాయని అవి 100 రోజుల్లో పూర్తి చేస్తామని అధికారంలోకి వచ్చి తర్వాత నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా గండీడ్ మండల బిజెపి అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి జనరల్ సెక్రెటరీ నరహరిరెడ్డి రాజు ఉపాధ్యక్షులు భద్రేశ్వర్ మల్కయ్య బీజేవైఎం అధ్యక్షుడు టైగర్ రవీందర్ బూత్ అధ్యక్షులు కే శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# నిరుద్యోగులను మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇంటికి పోవడం ఖాయం

బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్

మన సాక్షి గొంతుక /జులై 05(తెలంగాణ బ్యూరో




రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. నిరుద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ ఆఫీస్ ముట్టడికి బీజేవైఎం నాయకులు యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. బీజేవైఎం మేకల ఆనంద్ ముదిరాజ్ మాట్లాడుతూ....గత ప్రభుత్వం బీఆర్ఎస్ మోసం చేసిందని నిరుద్యోగులంతా కలిసి కాంగ్రెస్ ను గెలిపించారని చెప్పారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా ఇంతవరకు నిరుద్యోగులను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు, నిరుద్యోగులు తలుసుకుంటే బిఆర్ఎస్ పార్టీని కెసిఆర్ను ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఇంటికి పంపియడంలో నిరుద్యోగులు ముందుంటారని, ఇకనైనా మేల్కొని నిరుద్యోగులకు,మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని గ్రూప్ 1 మెయిన్స్ కి 1: 50 కాకుండా 1:100 నిష్పతి చెయ్యాలి 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్-2 గ్రూప్ 3 పోస్టులను,పెంచి మరోసారి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. ఈ క్రమంలో బీజేవైఎం నాయకులు ఆఫీసులోకి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు అనంతరం బీజేవైఎం నాయకులను కలెక్టర్ గారికి వెళ్లి మెమరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు బీజేవైఎం మండల్ అధ్యక్షులు బుక్క ప్రవీణ్

సిద్దు ముదిరాజ్, వంశీ,యాదవ్ శ్రీను యాదవ్,గోవర్ధన్ రెడ్డి ,నర్సింగ్,రాహుల్,వీరేందర్ రెడ్డి,శామ్,సాయి,రాకేష్,శ్రీనునాయక్,బబ్లు,బన్నీ,తదితరులు పాల్గొన్నారు..

## బీజేవైఎం నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్న ఆత్మకూరు పోలీసులు




జులై 6 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల

బీజేవైఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్నా ఆత్మకూర్ మండలం బీజేవైఎం నాయకులని అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది.

ఆత్మకూర్ బీజేవైఎం మండల అధ్యక్షులు ఫైళ్ళ ప్రశాంత్ మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించని ఈ చాతగాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి 7 నెలలు పూర్తవుతుంది మేము అధికారంలోనికి వచ్చిన 100 రోజులలోనే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేస్తామని ఎన్నికల మానిఫెస్టోలో పెట్టిన ఈ కాంగ్రెస్ నిరుద్యోగులను ఇలా హింసించడం చాలా బాధాకరం ఈ చేతగాని ప్రభుత్వం కొనసాగడానికి అర్హత లేదు ఈ ప్రభుత్వం మీద కొట్లాడడానికి బీజేవైఎం నిరంతరం పోరాడుతూనే ఉంటుంది,అరెస్ట్ అయిన బీజేవైఎం ఆత్మకూరు మండలం యువకులు ప్రకార్డులను పట్టుకుని పోలీస్ స్టేషన్లో నిరసనలు తెలుపడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండలం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్, మండల అధికార ప్రతినిధి సూర్య ప్రకాష్,సోషల్ మీడియా కన్వీనర్ బండారి సాయికుమార్,సెక్రెటరీ వనం మధు తదితరులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు,

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



## కోడూరు శివకుమార్ గౌడ్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొన్నె గ్రామంలో నాలుగు గాళ్ళ బాలమ్మ (70) అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న సామాజిక సేవాకర్త కోడూరు శివకుమార్, వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల గాను 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మల్ల సిద్ధి రాములు, చెవిటి సోమయ్య, చెవిటి రామయ్య, నాంపల్లి పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ రేక్కాడితే గాని డొక్కాడని గ్రామ సపాయి కార్మికుడు దాసు కుటుంబానికి ఆర్థిక సాయం అందించినందుకు గాను శివకుమార్ కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## అనాధ పిల్లల మధ్యన పుట్టినరోజు వేడుకలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పుట్టినరోజు వేడుకల్ని ఎంతో ఆర్భాటంతో జరుపుకుంటున్న ఈ రోజుల్లో, దానికి విభిన్నంగా,పడమటి కేశ్వాపూర్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నేత గిద్దెల రమేష్, కూతురు జోష్నా, పుట్టినరోజు వేడుకలు చపక్ హిల్స్ లోని అతిధి గృహంలో అనాధ పిల్లలకు అన్నదానం పండ్ల పంపిణీ చేసి కేక్ కటింగ్ చేశారు, అనంతరం కాంగ్రెస్ నేత రమేష్ మాట్లాడుతూ తన కూతురు పుట్టినరోజు వేడుకలను అతిధి వసతి గృహంలో పిల్లల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆ వసతి గృహంలోని పిల్లలకు తన వంతు సహాయ సౌకర్యాలు నిరంతరం ఉంటాయి అని అన్నారు.

## పాపం పసిగుడ్డుకు పాముకాటు

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

**మన సాక్షి గొంతుక, జులై 05. (చెన్నూర్)**

చెన్నూర్ నియోజకవర్గం మందమర్రి పట్టణంలో తొలిసూరి బిడ్డకోసం ఆ తల్లి ఎన్నో కళలు కన్నది. నవమాసాలు మోసింది పేగు బందాన్ని పంచుకొని పురుడు పోసుకున్న ఆ మగ బిడ్డను చూసి మురిసి పోయింది. పురిటి నొప్పుల భాదలు మరచి పోయింది. విధి వైఫ రీత్యం పాముకాటుకు గురై ఆ పసి గుడ్డు ప్రాణప్రాయ స్థితిలో విల విల లాడుతుంటే ఆ తల్లి రోదన అందరిని కంట తడి పెట్టిస్తుంది. మందమర్రి లోని గాంధీ నగర్ 18 వార్డు కు చెందిన మల్యాల శ్రీనివాస్. సున్నాలు వేస్తు కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. తన కూతురు కీర్తి. కి సంవత్సరం క్రితం వివాహం చేయగా తొలి కాన్పు కోసం పుట్టింటికి వచ్చింది. పండంటి మగ బిడ్డకు జన్మ నిచ్చింది.గురువారం రాత్రి సమయం లో ఆ బాబు నిద్రిస్తుండగా పాము కాటు వేయడం తో హుటా హుటిన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా బాబు పరిస్థితి విషమించడం తో వరంగల్ ఎం జి ఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాబు పరిస్థితి విషమంగ ఉంది. నిరుపేద కుటుంబం కావడం తో ఆపన్న హస్తం కోసం ఆ కుటుంబం ఎదురు చూస్తుంది.ఎవరైనా దాతలు ముందుకు వచ్చి నా బిడ్డను కాపాడాలని బాబు తల్లి కీర్తి వేడుకుంటుంది.ఫోన్ పే అండ్ గూగుల్ పే నెంబర్.. 7993411825 అకౌంట్ నెంబర్.. :-62318845201 ఐ ఎఫ్ ఎస్ సి: ఎస్బిహెచ్ వై0020128





## రాజు మరణం తీరని లోటు

మన సాక్షి గొంతుక/మెదక్ ప్రతినిధి

బర్ల రాజు మరణం తీరని లోటు అని జర్నలిస్టులు పేర్కొన్నారు.తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆదేశాల మేరకు మెదక్ జిల్లా యూనియన్ సభ్యులు కౌడిపల్లిలో బర్లరాజు భౌతిక కాయానికి శుక్రవారం నివాళులు అర్పించారు.కాగా రాజు గురువారం ఏడుపాయల వనదుర్గమ్మ దర్శనానికి వచ్చి,మంజీరా నదిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు డ్యామ్ లో పడి మృతి చెందడం జరిగింది.ఈసంఘటన పట్ల జర్నలిస్టు లు కన్నీటి పర్యంతమయ్యారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈసందర్బంగా జర్నలిస్టులు టి.వై.జె.ఫ మెదక్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ చారి,రాష్ట్ర కార్యదర్శి షేక్ మహబూబ్,ఉపాధ్యక్షులు సురేష్,నాగరాజుచారి,భరత్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి,గణేష్,చిలిపిచెడ్ అధ్యక్షుడు లక్ష్మణ్ రాజు,పాపన్నపేట మండల అధ్యక్షుడు కృష్ణ తదితరులు ఉన్నారు.



## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### బీజేవైఎం ఆధ్వర్యంలో జనగామ కలెక్టరేట్ ముట్టడి,ధర్నా





**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ**

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర వ్యాప్త కలెక్టర్ కార్యాలయ ముట్టడి పిలుపులో భాగంగా శుక్రవారం జనగామ కలెక్టరేట్ ముట్టడి ఉద్రుతంగా మారింది.ఈ సందర్బంగా బీజేవైఎం జనగామ జిల్లా అధ్యక్షులు జంగ రాజవేంకట నర్సింహా రెడ్డి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రములో విద్యార్థులు మరియు నిరుద్యోగుల పరిస్థితి పెళం మీద నుండి పొయ్యిలో పడినట్లు ఉందని,తెలంగాణలో పాలకులు మారారు గాని పాలన మారలేదని విమర్శించారు.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిరుద్యోగులతో చర్చలు జరపి జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలన్నారు.రాష్ట్రములో విద్యార్థులను,నిరుద్యోగులను,రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి,అమలుకు సాధ్యం కానీ పథకాలను మోనిఫెస్టోలో చేర్చి యావత్ తెలంగాణను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు.వెంటనే 25వేల పోస్ట్ లతో మెగా డిఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు ఉచిత మెటీరియల్ పంపిణి చేయాలన్నారు.లేని యెడల రాబోయే రోజుల్లో మరిన్ని పోరాటాలు చేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వంని గద్దె దింపుతాం అన్నారు.ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి విద్యార్థి నిరుద్యోగులకు న్యాయం చేయాలనీ అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ హిందూ సమాజం పై చేసిన

## వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

రాహుల్ గాంధీ పార్లమెంట్ లో మాట్లాడుతూ హిందువులుగా చెప్పుకునే వాళ్లు 24 గంటలు విద్వేషాన్ని హింసను అబద్దాలను వ్యాప్తి చేయడమే అనగా పెట్టుకున్నారని వాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని జనగామ హిందూ వాహిని సంజయ్ నగర్ నగర్ చమన్ వద్ద చెవులో పూలు పెట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా హిందూ వాహిని మంతెన మణికుమార్,వెంపటి అజయ్,చిక్కుడు నాగేష్ మాట్లాడుతూ భారతదేశంలో హిందుత్వం అన్ని కులాలను గౌరవిస్తుందని హిందువులు అన్ని కులాలను అక్కున చేర్చుకుంటుందని భారత సనాతన ధర్మాన్ని దేశ రక్షణ హిందుత్వాన్ని ప్రపంచ దేశాలు స్వాగతిస్తున్నాయని భారత దేశ హిందుత్వం కోసం ప్రపంచ దేశాల్లో ఉన్నవారు ఆత్రుతగా హిందూ భావజాలనులల్లో నడుస్తున్నారని భారతదేశ అత్యుత్తమ పార్లమెంట్ సమావేశాల్లో హిందువులపై రాహుల్ గాంధీ వాఖ్యలు సమంజసం కాదని హిందువులను తక్కువగా చూస్తూ, అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు అని,రాహుల్ గాంధీ వెంటనే తన మాటలను వెనక్కు తీసుకోవాలని ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు అన్ని కులాలను గౌరవిస్తూ సామరస్యాన్ని కాపాడాలని బాధ్యత గల ప్రజా ప్రతినిధులుగా అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పండుగ నరేష్, చందు,బొట్ల శ్రీకాంత్,ముదిగొండ ప్రశాంత్,ఇస్లావత్ శ్రీకాంత్,పడకంచి మహేష్ ఎనగందుల పవన్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి లో ఘనంగా అమ్మకు గుర్తుగా మొక్క కార్యక్రమం



## పాపన్నపేట మండల బిజెపి అధ్యక్షులు- బికొండ రాములు

మన సాక్షి గొంతుక/పాపన్నపేట

అమ్మ పేరుతో నేను మొక్కని నాటాను మీరు నాటండి అని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం రోజున పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో బిజెపి నాయకులు తల్లి పేరుతో మొక్కని నాటే కార్యక్రమాన్ని చెప్పటరు. అనంతరం వారు మాట్లాడుతూ

,మనకు జన్మనిచ్చిన తల్లిని మనమంతా ప్రేమిస్తామని ,ఆమెకు గుర్తుగా లేదా గౌరవార్థం ఒక మొక్కను నాటి ప్రకృతి పరిరక్షణకు నడుం బిగిద్దామని మరియు అమ్మ పేరుతో నేను మొక్క నాటను .. ..మీరూ నాటండి ..ఇదే మనం మన తల్లులకు ఇచ్చే గౌరవార్థం అని గ్రామ ప్రజలకు ఇంటింటా తెలియజేశారు.. అనంతరం ఈ యొక్క కార్యక్రమం రేపు శ్రీవై శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా రేపు ప్రతి బూతు స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుదని తెలియశారు.కావున ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్. మరియు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి మరియు మెదక్ పట్టణ అధ్యక్షులు నాయినిప్రసాద్ గారు మరియు పాపన్నపేట మండల అధ్యక్షులు బి కొండ రాములు మండల ప్రధాన కార్యదర్శి మెట్టు దుర్గాప్రసాద్ గారు నాయకుల కార్యకర్తలు నేడు అందరూ విచ్చేసి అమ్మ పేరుతో మొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలుపు రేపు శ్రీవై శ్యామ్ ముఖర్జీ జయంతి సందర్భంగా అందరూ విచ్చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు

# ఘనంగా జనహృదయనేత జన్మదిన వేడుకలు

## మన సాక్షి గొంతుక /న్యూస్ పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేట

ఏడుపాయల వన దుర్గ మాత సన్నిధిలో ప్రత్యేక పూజ నిర్వహించి అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లన్న గారి ప్రశాంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానుల మధ్య నిర్వహించడం జరిగింది ఈ జన్మ దిన వేడుకల్లో పాపన్నపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగంపేట నరేందర్ గౌడ్ ముసెట్టి కిష్టయ్య పాపన్నపేట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ గౌస్ కృసగల్ల ప్రవీణ్ గౌడ్ దోసని సంగమేశ్వర్ చాంద్ పాషా కుర్తివాడ ప్రసాద్ గౌడ్, ఎండి చోటు,

తదితరులు పాల్గొన్నారు



